PRGI NO: TGTEL/26/A1984

VISION PRABHA

# విజన్ ప్రభ

తెలుగు దినపత్రిక

Published from . హైదరాబాద్..నల్గొండ. సూర్యపేట. రంగారెడ్డి. విజయవాడ. గుంటూరు.

TGTEL/26/A1984 VISION PRABHA
విజన్ ప్రభ
తెలుగు దినపత్రిక

విజన్ ప్రభ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను
• ప్రాంతీయ వార్తలపై పట్టు మరియు ఆసక్తి ఉన్నవారికి ప్రాధాన్యత
• అనుభవం ఉన్నవారికి మెరుగైన అవకాశం
కావలసిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు:
98661 88619
96030 44841
*నియమనిబంధనలు వర్తిస్తాయి*

ఆదివారం మే 03, 2026 | ఎడిటర్. తూనం.వెంకటేశ్వర రావు. | సంపుటి:1 సంచిక:40 | పేజీలు 4 | వెల-2



## ఉద్యోగుల సంక్షేమానికి
# కట్టుబడి ఉన్నాం

### రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 6వేల కోట్లు చెల్లింపు

♦ జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులను అందిస్తాం ♦ ఉద్యోగ సంఘాలతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే2 :** వంద రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ.6వేల కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల ఖర్చు ప్రాధాన్యతలు ఉద్యోగులే నిర్ణయిస్తారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం మరోమారు భరోసా ఇచ్చారు. ఈ మేరకు సంఘాల నాయకులతోశనివారం సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పలు హామీలు ఇచ్చారు. పీఆర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని



అధికారుల కమిటీని సీఎం రేవంత్ రెడ్డి

ఆదేశించారు. రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని రేవంత్ భరోసా ఇచ్చారు. జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులనూ ఉద్యోగులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి రిపోర్టు అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పని చేశారని ప్రశంసించారు. వారి సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామని కొనియాడారు.



# ఉత్తమ్ కెసిఆర్ కోవర్ట్

▪ పౌరసరఫరాలో అత్యంత అవినీతి

▪ నిజామాబాద్ ఎంపి అర్వింద్ ఆరోపణలు

**హైదరాబాద్,మే2** కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు. శనివారం ఎంపీ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక చేసిందేమీ లేదని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్‌కు శ్రద్ధ అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేసీఆర్ కోవర్ట్ అని ఎంపీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క సివిల్ సప్లై శాఖలోనే అత్యంత అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ కోవర్టులనే ఉద్యోగులుగా పెట్టుకున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కంటే భారీ అవినీతి.. ఉత్తమ్ శాఖలో జరుగు తోందని అన్నారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

### ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ లోగో ఆవిష్కరణలో శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మే2 :** తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు 'ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ ఇటూ ఇ ' అనే అంతర్జాతీయ వేదిక లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ వేదిక ద్వారా తెలంగాణలోని వ్యాపారులు,



2లో..

ఎగుమతిదారులు, విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణులు అంతర్జాతీయ అవకాశాలను అన్వేషించి ప్రపంచ స్థాయిలో విస్తరించే అవకాశాలు కల్పించబడతాయి.



## ఆర్టీసీ అధికారులు కిందిస్థాయి సిబ్బందితో దురుసుగా ప్రవర్తించొద్దు -మంత్రి పొన్నం

**హైదరాబాద్:** కిందిస్థాయి సిబ్బంది, ప్రయాణికులతో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ప్రతి డివిజన్ స్థాయి అధికారి.. సిబ్బందిపై వేధింపులు లేకుండా ప్రేమతో పనులు చేయించాలని మంత్రి సూచించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

2 లో



## సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

ఐపిఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్ ముఠాల ఆటకట్టు

**హైదరాబాద్,మే2 :** ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ పెట్టుబడి స్కామ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు.

## ఫోన్ ట్యాప్ చేసిన వారే విమర్శలు చేస్తే ఎలా

» బిఆర్ఎస్‌కు ఎమ్మెల్యే దానం కౌంటర్



2 లో

**హైదరాబాద్,మే2 :** ఫోన్ ట్యాపింగ్ చేసిన వారే ఇప్పుడు ఫోన్ ట్యాపం అంటూ ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎద్దేవా చేశారు. గతంలో జరిగిన ఫోన్ ట్యాప్ వ్యవహారంపై సమాధానం చెప్పాలన్నారు. కానీ దానికి సమ్మాదనం చెప్పకుండా బురదజల్లడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని దానం నాగేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అత్యుత్సాహం ఎక్కువైందని విమర్శించారు. . ఈ ప్రభుత్వానికి ఆర్థికభారం ఉన్నా ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. రైతులకు ఈ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తోందని.. గతంలో ఇవ్వకపోవడం కంటే ఇప్పుడు ఆలస్యంగానైనా ఇవ్వడం మంచిదే కదా అని చెప్పారు.

## సర్వోదయ తెలంగాణ కోసం
# పాంచజన్యం పూరించాం



» అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోరాటం
» ప్రజలకు విద్య, వైద్యం కోసం ప్రత్యేక దృష్టి
» ప్రతి అంశంపైనా స్పష్టమైన విధానంతో సాగుతాం
» మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కవిత

**హైదరాబాద్,మే2 :** తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. పాంచజన్యం పూరించామని, ఇక విజయపథంలోకి దూసుకు పోతామని అన్నారు. సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా పోరాటం చేస్తామని అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పల పైనే ప్రాణాలు విడుస్తున్నారు.

మిగతాద్ది 2 లో

## పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు



2లో..

▪ సమాజంలో కొరవడుతున్న ప్రశాంతత

▪ ఆధ్యాత్మిక చింతనతోనే పరిష్కారం

▪ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**నెల్లూరు,మే2 :** పాశ్చాత్య వ్యామోహం ఎక్కువై మనదేశంలో కూడా మార్పులు వస్తున్నాయని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఎక్కడ చూసినా నేరాలు, ఘోరాలు, అశాంతి కనిపిస్తోందని అన్నారు. ఈ క్రమంలో మనిషి ఆధ్యాత్మిక జీవనం అలవర్చుకోవాలన్నారు. శనివారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో ఆయన పర్యటించారు. శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర, విశ్వంభరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## సిరిసిల్ల వాసుల మృతిపై కెటిఆర్ సంతాపం

» ఉస్మానియా మార్చురీ వద్ద మృతులకు నివాళి

**హైదరాబాద్,మే2 :** శంషాబాద్ వద్ద ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీ వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా



2లో..

కేంద్రంలోని సర్దార్‌నగర్‌కు చెందిన బొల్లి శివకుమార్ (40), బొల్లి లాస్య (35) దంపతులకు కూతురు రిషిక (8) ఉన్నారు. వీరు హైదరాబాద్ సనత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు.

## బతుమ్మకుంట ముమ్మాటికీ చెరువే

▪ అక్కడ చెరవు పదెకరాల్లో ఉన్నట్లు నాసా చిత్రాలు ఉన్నాయి

▪ ఎర్ల సుధాకర్ హైకోర్టుకు వెళ్లడంపై హైడ్రా కమిషనర్ వివరణ

**హైదరాబాద్,మే2 :** హైదరాబాద్ బతుకమ్మ కుంట చెరువు భూమి తనదే అని, అక్కడ తాను వ్యవసాయం కూడా చేసినట్లు హైకోర్టును



02

ఎడ్ల సుధాకర్ ఆశ్రయించిన క్రమంలో అందుకు ఆధారాలు

## రైతు సమస్యల పరిష్కారంలో
# కాంగ్రెస్ విఫలం

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం

**సిద్దిపేట,మే2 :** రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రుణమాఫీ చారాణ చేసి.. బారాణ ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు. శనివారం కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.



2లో..

# సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

మొదటి పేజీ తరువాయి
ప్రభుత్వాలు ఇస్తున్న హామీల వల్ల ఉపాధి అంటే హాస్యాస్పదమైంది. మేం చెప్పే ఉపాధి కల్పన అంటే.. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు. యువత, మహిళలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. యువత, మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రభుత్వాలు భర్తీ చేయని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం అని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. . అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనుకడుగు వేయదని హామీ ఇచ్చారు. రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18-25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25-45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు. ఇకపోతే తండ్రిగా కెసిఆర్‌ను విమర్శించలేదని, బిఆర్ఎస్ అధ్యక్షుడిపైనే విమర్శలు చేశామన్నారు. తాతు తలపెట్టిన ఐదు అంశాలపై పెద్ద కసరత్తు చేశామని, తమవద్ద ప్రణాళిక ఉందని అన్నారు.

## ఫోన్ ట్యాప్ చేసిన వారే విమర్శలు చేస్తే ఎలా

మొదటి పేజీ తరువాయి
ఎవరినీ వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టాలని ఈ ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. శనివారంహైదరాబాద్‌లో దానం నాగేందర్ మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజానాయకుడు.. ఆయన ప్రజల్లో ఉంటారని.. సందర్భాన్ని బట్టి బయటకు వస్తారని చెప్పుకొచ్చారు. కవిత కలలు కనాలి కానీ కబుర్లు చెప్పొద్దని ఎద్దేవా చేశారు. సొంత తండ్రిని విమర్శించడం ఆమెకు తగదని హితవు పలికారు. తల్లిదండ్రులను గౌరవించలేని వాళ్లు ఏం మనుషులని ప్రశ్నించారు. కవిత తన ఇంటి సమస్యను బయటకు తీసుకువస్తోందని అన్నారు. ఆమె రాజకీయంగా మాట్లాడాలి కానీ సొంత తండ్రిని విమర్శించడం ఏంటి? అని మండిపడ్డారు. కేసీఆర్‌ను కవిత డీ మోరల్ చేస్తూ.. పెద్దాయనను ఇబ్బంది పెట్టడం తగదని దానం నాగేందర్ పేర్కొన్నారు.

## సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి
ఏప్రిల్ నెలలోనే 184 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తొలగించగా.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 801 ఫేక్ యాడ్స్‌ను గుర్తించారు. అమాయకులను టార్గెట్ చేసి వారిని బెట్టింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వైపు మళ్లించే ప్రొఫైల్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. డీప్‌ఫేక్ వీడియోలను ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఐపీఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే ఈ ప్రొఫైల్స్ ద్వారా యువతను ఆకర్షించి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిరంతర సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా ఇప్పటివరకు 427 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను, 1,903 పెయిడ్ ప్రమోషనల్ అడ్వటంల్గ÷జ్‌మెంట్లను గుర్తించి తొలగించారు. ఈ ప్లా÷ల్స్‌తో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పటికే 6 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అక్రమ డబ్బు మార్గాలపై దృష్టి సారించిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

మొదటి పేజీ తరువాయి
ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేశ్ రెడ్డి, దీపావెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించట్లేదని.. మొబైల్, టీవీలకు మాత్రమే సమయాన్ని కేటాయించడం సరికాదని పేర్కొన్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామిని ఏడాదిలో ఒక్కసారి మాత్రమే దర్శించుకోవాలని తాను నిర్ణయం తీసుకున్నానని చెప్పుకొచ్చారు. సమాజం గతితప్పినప్పుడే వారిని సరైన మార్గంలో పెట్టేందుకు దివ్య స్వరూపులైన యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి, పుట్టపర్తి సాయిబాబా, షిర్డీ సాయిబాబా లాంటి అవధూతలు భూమిపైకి వచ్చారని ప్రస్తావించారు. ఏదైనా పని చేయాలంటే మనసులో, కుటుంబంలో, గ్రామంలో, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో కూడా శాంతి ఉండాలని సూచించారు. ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు. తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో... వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని వెంకయ్యనాయుడు సూచించారు.

## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

మొదటి పేజీ తరువాయి
హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్దిపేట జిల్లాలో ఎక్కడలేని విధంగా బీరప్ప దేవాలయాన్ని అనాడు కేసీఆర్ చాలా చక్కగా నిర్మించారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్‌లో మూగజీవాలకు నీరు, గ్రాసం దొరక్క జీవాలను మేపడానికి ఎక్కడికో వెళ్తుండేవారని.. కానీ కొండపోచమ్మ , మల్లన్నసాగర్ ప్రాజెక్టుతో నీరు, గ్రాసం కోసం వేరేవాళ్లు ఇప్పుడు మన దగ్గరకు వస్తున్నారని చెప్పుకొచ్చారు. జీవాలకు నట్టల మందు కూడా ఇవ్వడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చేతకావట్లేదని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలకు రెక్కలు రాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములను కోనేవారు, చూసేవారు లేరని హరీశ్‌రావు విమర్శించారు.

## బతుమ్మకుంట ముమ్మాటికీ చెరువే

మొదటి పేజీ తరువాయి
లేవని, అయినా చెరువును ఆక్రమించి వ్యవసయాం చేయడం కూడా నేమేనని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈ అంశం ఇటీవల పెద్దఎత్తున చర్చకు తెరలేపింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా స్పందించారు. బతుకమ్మ కుంటను హైడ్రా అభివృద్ధి చేయడంపై ఎడ్ల సుధాకర్ పిటిషన్ వేశారని తెలిపారు. 1986 నాటి అన్ రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఆయన వద్ద ఉందని.. రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే రూల్ ప్రకారం చెల్లుబాటు అవుతుందని రంగనాథ్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధిపై డివిజన్ బెంచ్‌కు సుధాకర్ వెళ్లారని.. కంటెంప్ట్ ఆర్డర్‌లో కోర్టు తమను తప్పుపట్టిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం అక్కడ బోర్డులు, ఇతర నిర్మాణాలు తొలగించామని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తామని స్పష్టం చేశారు. సుధాకర్ అసలు అక్కడ చెరువే లేదని అంటున్నారని.. కానీ 1990 నాటి నాసా శాటిలైట్ ఫొటోల్లో బతుకమ్మ కుంట కనిపిస్తోందన్నారు. 1970లో భారతీయ సర్వే ఆఫ్ ఇండియా నీటి సర్వేల్లోనూ పూర్వం నుంచే చెరువు ఉన్నట్లు తేలిందన్నారు. ఎర్రకుంట పేరుతో 1975 పహనీలలో 563/-1తో బతుకమ్మ కుంట ఉందన్నారు. సుధాకర్ భూమిని చెరువుగా మార్చామనేది నిజం కాదని.. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నార్సింగ్‌లోని ముష్కిమ్ చెరువు ఆక్రమణ కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని.. సీఎం ఆదేశాలతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఐలాపూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపైనా డ్రైవ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకూ హైడ్రా 2,093 ఎకరాల భూమిని రికవరీ చేసిందన్నారు. ఇప్పుడున్న మార్కెట్ ధర ప్రకారం ఆ భూముల విలువ రూ.80 వేల కోట్ల వరకు ఉంటుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రా పరిధిలో 90 ఎఫ్ఐఆర్‌లు ఇప్పటివరకు నమోదయ్యాయని వెల్లడించారు. ఫాతిమా కాలేజ్ విషయంలో హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టీఎల్ డిమార్కింగ్ చేయాలని రంగనాథ్ చెప్పుకొచ్చారు.

## సిరిసిల్ల వాసుల మృతిపై కెటిఆర్ సంతాపం

మొదటి పేజీ తరువాయి
శివకుమార్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, లాస్య సివిల్‌సప్లై శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సిరిసిల్లలో ఉంటున్న శివకుమార్ సోదరి కోడం తేజశ్రీ (శ్వేత) (36), భర్త శ్రీనివాస్ (41), పిల్లలు కృష్ణచంద్ర (14), మాధవ్ (11)తో కలిసి గురువారం హైదరాబాద్‌కు వెళ్లారు. శుక్రవారం రెండు కుటుంబాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరిలో దైవదర్శనానికి వెళ్లాయి. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శంషాబాద్ ఓఆర్ఆర్‌పై 16వ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా ఢీకొన్నది. దీంతో కారు లారీలో ఇరుక్కొని నుజ్జునుజ్జయింది. అక్కడికక్కడే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద వెలికితీశారు. ప్రమాదంలో శివకుమార్, లాస్య, శ్రీనివాస్, చిన్నారులు రిషిక, కృష్ణచంద్ర, మాధవ్ మృత్యువాతపడ్డారు. కోడం తేజశ్రీ(శ్వేత) చావు బతుకుల్లో ఉండగా హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనంతరం కిమ్స్‌కు తరలించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కొడుకు, కోడలు, అల్లుడి కుటుంబాలు మృత్యువాతపడటంతో తీవ్ర విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న శంషాబాద్ డీసీపీ యోగేశ్‌గౌతం ఘటనాస్థలానికి చేరుకున్నారు. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అలసిపోయి రెప్పవాల్చడంతో వేగంగా వెళ్లి కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటుందని డీసీపీ వెల్లడించారు. దర్యాప్తులో ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని చెప్పారు. సూర్యాపేట నుంచి నూకల లోడ్‌తో నంద్యాలకు వెళ్తుండగా లారీపై ఉన్న తాడిపత్రి సరిగాలేకపోవడంతో, సరిచేసేందుకు పక్కకు ఆపుకొన్నట్టు డ్రైవర్ శ్రీనివాస్ తెలిపారు. తాను డ్రైవింగ్ సీట్‌లోనే ఉన్నానని, క్లీనర్ లారీపైకి ఎక్కి తాడిపత్రి సరిచేస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు.. లారీని ఢీకొట్టిందని వెల్లడించారు.

## ఆర్టీసీ అధికారులు కిందిస్థాయి సిబ్బందితో దురుసుగా ప్రవర్తించొద్దు

మొదటి పేజీ తరువాయి
సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు.
ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి తెలిపారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్‌లు సమీక్షించాలని ఆదేశించారు. టికెట్లకు సంబంధించి ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. ఆర్టీసీ యజమాన్యం సిబ్బంది సమస్యలను వినాలని తెలిపారు.

## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇలాంటి అంతర్జాతీయ వేదికలు వ్యాపారవేత్తలకు, ఎగుమతిదారులకు, యువతకు కొత్త అవకాశాలను తీసుకువస్తాయని అన్నారు. తెలంగాణను గ్లోబల్ బిజినెస్ హబ్‌గా నిలబెట్టడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ముందుకు తీసుకెళ్తున్న సందీప్ కుమార్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందిస్తూ, తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి చేర్చే మంచి ప్రయత్నమని ప్రశంసించారు. ఈ సిరీస్‌లో భాగంగా మొదటి అంతర్జాతీయ మిషన్ సింగపూర్‌లో మే 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో వ్యాపార అవకాశాలు, భాగస్వామ్యాలు, అంతర్జాతీయ నెట్‌వర్కింగ్, మార్కెట్ అవగాహనపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. తదుపరి దశలో ఇతర దేశాల్లో కూడా ఇలాంటి మిషన్లు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని గ్లోబల్ సిరీస్‌గా విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ (ఇ2ఇ) అనేది అంతర్జాతీయ మార్కెట్లను పరిచయం చేసే ఒక సమగ్ర కార్యక్రమం. ఇందులో బిజినెస్ డెలిగేషన్లు, ఎగుమతి ప్రోత్సాహక పర్యటనలు, విద్యార్థుల గ్లోబల్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, వ్యూహాత్మక నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ వేదిక స్థానిక ప్రతిభను అంతర్జాతీయ అవకాశాలతో అనుసంధానించే వంతెనగా పనిచేస్తుంది.

## ఆయుర్వేద కళాశాలలో లైంగిక వేధింపుల కేసు

విజయవాడలోని డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో లైంగిక వేధింపుల వ్యవహారంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ఘటనపై విచారణ అనంతరం ప్రొఫెసర్ దేవదత్ మౌలీనాయక్, ల్యాబ్ టెక్నీషియన్ సుబ్రహ్మణ్యంను సస్పెండ్ చేసింది. విద్యార్థినుల ఫిర్యాదుపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపల్, మరో అధ్యాపకురాలిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ ఆయుష్ విభాగం కమిషనర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఈ ఘటనలో ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్‌ను సస్పెండ్ చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే.

## ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

మొదటి పేజీ తరువాయి
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తారీకునే జీతాలు అందేలా చర్యలు చేపట్టినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించామన్నారు. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం చేసినట్లు చెప్పుకొచ్చారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలనూ ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామన్నారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతా కార్డుల ప్రతిపాదనపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు ఆయన చెప్పుకొచ్చారు. 'ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాది' అంటూ సీఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు.

## ఆర్యవైశ్య మహాసభలో ఆంధ్రా పెత్తనం ఆర్యవైశ్య మహాసభ అట్టర్ ప్లాప్

**- తెలంగాణ నేతల బహిష్కరణ**
**-రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత మిడిదుడ్డి శ్యామ్ సుందర్**

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభలో ఆంధ్రా పెత్తనమే కొనసాగుతోందని, తెలంగాణ వైశ్యనేతలు దూరంగా ఉండటమే ఇందుకు కారణమని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత మిడిదుడ్డి శ్యాంసుందర్ ఆరోపించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షుడిగా అమరవాది లక్ష్మీనారాయణ హైదరాబాద్‌లో శనివారం పదవీ స్వీకార ప్రమాణం చేయగా, జరిగిన సభ ఆశించిన స్థాయిలో సాగకపోగా, అట్టర్ ఎ÷-లాప్ అయిందని ఆయన అన్నారు. కేవలం ఆంధ్ర నాయకులకే పరిమితమైన ఈ సభకు తెలంగాణ నేతలెవరూ హాజరు కాలేదని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. అమరవాది ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తెలంగాణ ఆర్యవైశ్య నేతలు, ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో బహిష్కరించడం ద్వారా అమరవాది వర్గానికి గట్టి బుద్ధి చెప్పారని శ్యామ్ విమర్శించారు. ముఖ్యంగా వైశ్య పితామహుడు గంజి రాజమౌళి గుప్తా, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గణెళిష్ గుప్త, వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ సుజాత, వంటి హేమాహేమీలతో పాటు వైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కోలేటి దామోదర్, ఉప్పల శ్రీనివాస్ గుప్త, బొల్లం సంపత్ వంటి వారు అమరవాది ప్రమాణ స్వీకారానికి హాజరు కాలేదన్నారు. ప్రోటోకాల్ ఉన్న నాయకులు సైతం ఈ 'అక్రమ ఎన్నిక'ను నిరసిస్తూ దూరంగా ఉండటం, అమరవాది వర్గం పట్ల ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అమరవాది వర్గానికి తెలంగాణ వైశ్య సమాజం ఈ విధంగా చెంపదెబ్బ కొట్టిందని శ్యాంసుందర్ మండిపడ్డారు. నిన్నటి వరకు ఆంధ్ర నేతలను విమర్శించిన వారే, నేడు టీజీ వెంకటేష్, కనకరాజు వంటి ఆంధ్ర నాయకుల అండ కోసం పాకులాడటం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. గతంలో శ్రీశైలం సత్రం విషయంలో ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టిన అమరవాది, ఇప్పుడు తన పదవి కోసం ఆంధ్ర నేతలను ఆశ్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం 2-3 ఓట్ల సాంకేతిక మెజారిటీతో, అంగబలం, అర్థబలంతో గెలిచినంత మాత్రాన అది నిజమైన విజయం కాదని, తనకు వచ్చిన 520 ఓట్లు నీతినిజాయితీకి ప్రతీకలని ఆయన స్పష్టం చేశార్గ÷ళివలం కొద్దిమంది రైస్ మిల్లర్ల నాయకులతో తూతూమంత్రంగా సభ జరుపుకోవడం హాస్యాస్పదమని, ఈ అక్రమ పదవి శాశ్వతం కాదని ఆయన హెచ్చరించారు. వైశ్య మహాసభలో జరిగిన అక్రమాలు, అన్యాయంపై త్వరలోనే న్యాయస్థానం ద్వారా పోరాటం చేస్తామని, తప్పు చేసిన వారికి కోర్టు ద్వారా బుద్ధి చెబుతామని శ్యాంసుందర్ హెచ్చరించారు. పదవుల కోసం, వ్యాపారాల కోసం కొందరు బానిసలుగా మారవచ్చు కానీ, ఆత్మాభిమానం ఉన్న ఆర్యవైశ్య జాతి అన్యాయాన్ని ఎప్పుడూ సహించదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ పేరుతో ఆంధ్రా నేతలతో సభ నిర్వహించి అమరవాది వర్గం ఏకాకిగా మిగిలిపోయిందని, భవిష్యత్తులో తమ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## 200 సీట్లలో గెలవబోతున్నాం

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఈనెల 4న కౌంటింగ్ జరుగనుండటంతో కౌంటింగ్ ఏజెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారంనాడు ఆమె మాట్లాడారు. '200కు పైగా సీట్లతో మనం గెలవబోతున్నాం' అని ఈ సందర్భంగా మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ కేవలం స్టాక్ మార్కెను మభ్యపెట్టేందుకే తప్ప మరొకటి కాదని, 2021, 2024లోనూ వాళ్లు ఇదే చేశారని, ఇప్పుడు కూడా జరిగిందదేనని మమతా బెనర్జీ వివరించారు. సీఏపీఎఫ్ దౌర్జన్యాలకు గురైన టీఎంసీ కార్యకర్తలకు రాబోయే రోజుల్లో తాము రివార్డులిస్తామని చెప్పారు. కాగా, రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో శనివారంనాడు రీపోలింగ్ జరిగింది. పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ క్రమంలో సౌత్ 24 పరగణాల జిల్లాలోని ఫాల్టాలో టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు సైతం చోటుచేసుకున్నట్టు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల వరకూ ఎలాంటి ఘటనలు జరగనప్పటికీ ఫాల్టాలో స్థానికులు ఆందోళన బాటపట్టడం ఉద్రిక్తతలకు దారితీసింది. టీఎంసీ గూండాలు తమను బెదిరిస్తున్నారని, కేంద్ర బలగాలైన సీఏపీఎఫ్‌ను మోహరించి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు రోడ్లపైకి వద్ద ఆందోళనలకు దిగారు. అధికారులు వెంటనే స్పందించడంలో సీఆర్‌పీఎఫ్, ఆర్‌పీఎఫ్ దళాలను మోహరించారు.

# పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది ప్రభుత్వం

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి పోషకాహారం క్రీడలు నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు ఆధునిక తరగతి గదులు సైన్స్ కంప్యూటర్ ల్యాబ్‌లు గ్రంథాలయం క్రీడా మైదానాలు హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని పేర్కొన్నారు ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు అనంతరం దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామం నుండి బురదమడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు ఈ రహదారి పూర్తయిన తర్వాత చింతగుప్ప బురదమడుగు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య వైద్యం వ్యవసాయ రంగాలకు గణనీయమైన ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు



ములకపాడు గ్రామంలోని మినీ స్టేడియంలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో కూడిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు గ్రామీణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు మంత్రి మినీ ఇండోర్ స్టేడియంలో కల్పించిన సదుపాయాలను జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టులో మంత్రి కలెక్టర్ కలిసి షటిల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని మొదటి విడత విజయవంతంగా పూర్తయిందని రెండో విడతను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు రైతుల సంక్షేమంపై మాట్లాడుతూ ధాన్యం మొక్కజొన్న కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దిశగా రహదారులు విద్య ఆరోగ్యం క్రీడా రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటోందని



మంత్రి స్పష్టం చేశారు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా అందిస్తూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు యంగ్ ఇండియా పాఠశాల రహదారి క్రీడా వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య రవాణా క్రీడా రంగాల్లో పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ద్వారా జిల్లాలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు ఈ పాఠశాలలో సుమారు 2,000 నుండి 2,500 మంది విద్యార్థులు ఒకేచోట విద్యనభ్యసించే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా కొనసాగుతోందని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమాలలో ఎస్పి రోహిత్ రాజు ఐటీడీఏ పీవో రాహుల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల వినియోగాన్ని వ్యతిరేకించి యువత

# మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి,

**•రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,**

మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగాన్ని వ్యతిరేకించి యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఎం ఎం గార్డెన్స్ లో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రగ్ అవగాహన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, భవిష్యత్తు నష్టాలను తెలుసుకొని సరైన మార్గంలో మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే చట్టపరమైన పరిణామాలు, సామాజిక ప్రభావాలపై



విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని,



పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు గుర్తించినట్లయితే వారి సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సహాయం అందించడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి, సమాజంలో సన్మార్గాలపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయం జరిగినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, యువత భవిష్యత్తును కాపాడాలని తెలిపారు. అనంతరం డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వివరించే గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఎస్పీ రోహిత్ రాజు

**•పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 దీచీూ అమలులో ఉంటుంది**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివారం జరిగబోయే నీట్ 2026 ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 దీచీూ అమలు




చేయనున్నట్లు పేర్కొన్నారు జిల్లా పరిధిలోని మొత్తం 03 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు సింగరేణి ఉమెన్స్ కళాశాల కొత్తగూడెం రామచంద్ర డిగ్రీ కళాశాల లక్ష్మీదేవిపల్లి సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల పాత కలెక్టరేట్ ల లోని పరీక్షా కేంద్రాల్లో జరగబోయే ఈ పరీక్షకు జిల్లా నుండి 1048 అభ్యర్థులు హాజరు కానున్నట్లు వెల్లడించారు మొదటిగా పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు

రెండవది సభలు సమావేశాలు ర్యాలీ లు ధర్నాలు నిషేధం

మూడవది పరీక్ష కేంద్రాల నుండి ఐదు వందల మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు

# మే 4, నుండి ప్రతి సోమవారం డివిజనల్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

**•జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్,**

మహబూబాబాద్ జిల్లా,లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకపై జిల్లా స్థాయితో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయి (ఆర్డీఓ కార్యాలయాలలో) కూడా నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోనీ



మహబూబాబాద్ డివిజన్ (మహబూబాబాద్ పట్టణం) తొర్రూరు డివిజన్ (తొర్రూరు ఆర్డీవో కార్యాలయంలో) ఇకపైన ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టుగా మరియు ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అన్ని డివిజనల్ స్థాయి విభాగాల డివిజనల్ అధికారులు పాల్గొంటరని తెలిపారు.

కావున సంబంధిత డివిజన్, మండలల ప్రజలు తమ సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులను వారి సమీపంలో గల రెవెన్యూ డివిజనల్ అధికారి ( ఆర్డిఓ ) కార్యాలయములలో కూడా సమర్పించ వచ్చునని మరియు తగు రసీదు ను పొందవచ్చునని కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మండల టాపర్ ను అభినందించిన కలెక్టర్

**సూర్యాపేట జిల్లా మే 02 ( విజన్ ప్రభ )**

నడిగూడెం :పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కె. శ్రావణి 546 మార్కులు పొంది మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. ఈ క్రమంలో కోదాడలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా శ్రావణి మేమంటో, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కలెక్టర్ బాలికను అభినందించారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువు ప్రాధాన్యతను గుర్తించి సమాజంలో గుర్తింపు తెచ్చుకునేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో అందరి సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ చైర్మన్ ఎర్నేని



కుసుమ వెంకటరత్నం, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దయానందరాణి, నడిగూడెం ఎంఈఓ వనం సత్యనారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట జిల్లా మే 02 ( విజన్ ప్రభ )**

నడిగూడెం మండల పరిధిలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో 1997- 98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము శనివారం ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన గురువులు కోటయ్య, విజయరాణి, నరసింహారావు, శేషగిరిరావు, లక్ష్మీనరసింహాచార్యులను ఈ సందర్భంగా పట్టు శాలువలతో సన్మానించారు. తమ శిష్యులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. గురువుల విద్యా బోధన, ప్రోత్సాహము, సహకారంతో జీవితంలో రాణించామని పూర్వ విద్యార్థులు అన్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అంజి, అనిల్, నవీన్, చంద్రారెడ్డి, ఎకలాస్కాన్ పేట, తండా




సర్పంచులు దొడ్డి నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, కోదండ రామాపురం సర్పంచ్ బొబ్బిలి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు సర్పంచులను ఘనంగా సన్మానించారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు.**



**సూర్యాపేట జిల్లా మే 02 ( విజన్ ప్రభ )**

అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ ముత్తినేని. కోటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు సుమారు వంద మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రములు సమర్పించారు. అనంతరం సీతారామచంద్రస్వామి దేవాలయం అయ్యగారికి ఈనెల జీతం ఇందు ఫౌండేషన్ ద్వారా పిఎసిఎస్ డైరెక్టర్ బోడపూడి సత్యనారాయణ ఆరువేల రూపాయలు చెక్కుని అయ్యగారికి అందజేశారు. అనంతరం దేవాలయంలో భగవద్గీత పారాయణం జరిగింది భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎండ వేళ పాదాచారులకు చల్లని మజ్జిగ పంపిణీ

**సూర్యాపేట జిల్లా మే 02 ( విజన్ ప్రభ )**

కోదాడ ;?వేసవి ఎండల తీవ్రతతో అల్లాడుతున్న పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు కోదాడ పట్టణంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద ఈ సేవలు అందించారు. కోదాడ స్టార్ హెల్త్ సీనియర్ సేల్స్ మేనేజర్ చల్లా




శ్రీనివాసరావు, రమాదేవి దంపతుల మనవడు చలువాది అగస్త్య జన్మించి వంద రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వేసవి తాపంలో రోడ్డుపై వెళ్లే బాటసారులు, పాదాచారులు మజ్జిగ తాగి ఉపశమనం పొందారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నారి అగస్త్య నూరవ రోజు వేడుకను ఇలాంటి సామాజిక సేవతో జరుపుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్ట్ యాద సుధాకర్,సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్ల పనులను ప్రారంభించిన నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య



నక్కలపల్లి గ్రామంలో అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు పడింది. హెచ్.ఎం.డి.ఎ నిధుల తో గ్రామంలో సి సి రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ శ్రీ మంగళారం యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అని తెలిపారు.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేసిన రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు , మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి , చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పామేన భీమ్ భరత్ మరియు ఇతర ప్రభుత్వ పెద్దలకు సర్పంచ్ మంగళారం యాదయ్య , ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా, పెద్ద మొత్తంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం తమ అదృష్టమని, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య , ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ , వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని నూతన పాలకవర్గాన్ని అభినందించారు.

# IPL 2026

## ముంబయి ఇండియన్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ విజయం

### 8 వికెట్ల తేడాతో ఘన విజయం

02 మే 2026 | 23:19 IST



| ముంబయి ఇండియన్స్ | | చెన్నై సూపర్ కింగ్స్ |
|---|---|---|
| 159/6 | VS | 160/2 |
| 20 ఓవర్లు | | 18.1 ఓవర్లు |

**CSK WON BY 8 WICKETS**

**TOP PERFORMERS – CSK**

- రుతురాజ్ గైక్వాడ్ – 67* (48) – 5 ఫోర్లు | 2 సిక్సులు
- కార్తిక్ శర్మ – 54* (40) – 4 ఫోర్లు | 3 సిక్సులు
- ఉర్విల్ పటేల్ – 24 (12) – 2 ఫోర్లు | 2 సిక్సులు

**TOP PERFORMERS – MI**

- నమన ధీర్ – 57 (37) – 4 ఫోర్లు | 3 సిక్సులు
- రికెల్టన్ – 37 (24) – 2 ఫోర్లు | 2 సిక్సులు
- సూర్యకుమార్ యాదవ్ – 21 (16) – 2 ఫోర్లు

**BOWLING STARS – CSK**

| | |
|---|---|
| అన్షుల్ కాంబోజ్ | 3/24 |
| నూర్ అహ్మద్ | 2/28 |
| రామకృష్ణ ఘోష్ | 1/22 |
| జేమీ ఓవర్టన్ | 1/30 |

**MATCH SUMMARY**

- ముంబయి స్కోరు: 159/6 (20 ఓవర్లు)
- చెన్నై సూపర్ కింగ్స్: 160/2 (18.1 ఓవర్లు)
- ఫలితం: CSK 8 వికెట్ల తేడాతో విజయం

తొమ్మిది మ్యాచ్‌ల్లో చెన్నైకి నాలుగో విజయం. ముంబయికి తొమ్మిది మ్యాచ్‌ల్లో ఏడో ఓటమి.

#CSKvMI

చెన్నై: ఐపీఎల్ 2026లో భాగంగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముంబయి నిర్దేశించిన 160 పరుగుల లక్ష్యాన్ని సీఎస్కే 18.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (67లి; 48 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు), కార్తిక్ శర్మ (54లి; 40 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీలతో అలరించారు. ఉర్విల్ పటేల్ (24; 12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) ఫర్వాలేదనిపించాడు. సంజు శాంసన్ (11) తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. తొమ్మిది మ్యాచ్‌ల్లో చెన్నైకిది నాలుగో విజయం.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఆ జట్టులో వన్‌డౌన్ బ్యాటర్ నమన్ ధీర్ (57; 37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు), ఓపెనర్ రికెల్టన్ (37; 24 బంతుల్లో 5 సిక్సులు) రాణించారు. సూర్యకుమార్ యాదవ్ (21; 12 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. హార్దిక్ పాండ్య (18; 23 బంతుల్లో) పరుగులు రాబట్టడానికి కష్టపడ్డాడు. తిలక్ వర్మ (5), విల్ జాక్స్ (1) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. సీఎస్కే బౌలర్లలో అన్షుల్ కాంబోజ్ 3, నూర్ అహ్మద్ 2, రామకృష్ణ ఘోష్, జేమీ ఓవర్టన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. తొమ్మిది మ్యాచ్‌ల్లో ఏడో ఓటమిని మూటగట్టుకున్న ముంబయి.. మిగతా ఐదింటిలో గెలిచినా ప్లే ఆఫ్స్ చేరడం కష్టమే.

## మహిళల T20 WC.. భారత జట్టు ప్రకటన

ICC WOMEN'S T20 WORLD CUP ENGLAND 2026

**ముంబయి:** మహిళల టీ20 ప్రపంచకప్ ఇంగ్లాండ్ వేదికగా జూన్ 12న ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టును శనివారం సెలక్టర్ల కమిటీ ప్రకటించింది. అమితా శర్మ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ.. ముంబయిలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, ప్రధాన కోచ్ అమోల్ మజుందార్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లతో సమావేశమైంది. అనంతరం టీ20 ప్రపంచ కప్ జట్టును ప్రకటించారు.




**జూన్ 12 నుండి జూలై 5, 2026 వరకు**

జూన్ 30న తొలి సెమీస్, జూలై 2న రెండో సెమీస్ కెన్సింగ్టన్ ఓవల్, లండన్‌లో జరుగుతాయి. జూలై 5న జరిగే ఫైనల్‌కు లార్డ్స్ మైదానం ఆతిథ్యం ఇవ్వనుంది.

- గాయం కారణంగా అమన్‌జ్యోత్ కౌర్ జట్టుకు దూరమైంది.
- మిడిల్ ఆర్డర్‌లో ఆమెకు రిప్లేస్‌మెంట్‌గా భారతి ఫుల్మాలిని ఎంపిక చేసినట్లు హర్మన్‌ప్రీత్ కౌర్ తెలిపింది.
- బ్యాటర్ హర్లీన్ డియోల్, స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ స్నేహ్ రాణాలకు చోటు దక్కలేదు.

### టీ20 ప్రపంచ కప్.. భారత జట్టు ఇదే

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | హర్మన్‌ప్రీత్ కౌర్ | (కెప్టెన్) | 9. | యాస్తికా భాటియా | (వికెట్‌కీపర్) |
| 2. | స్మృతి మంధాన | (వైస్ కెప్టెన్) | 10. | నందిని శర్మ | (ఆల్‌రౌండర్) |
| 3. | షెఫాలి వర్మ | | 11. | అరుంధతి రెడ్డి | (పేస్ బౌలర్) |
| 4. | జెమీమా రోడ్రిగ్స్ | | 12. | రేణుకాసింగ్ ఠాకూర్ | (పేస్ బౌలర్) |
| 5. | భారతి ఫుల్మాలి | | 13. | క్రాంతి గౌడ్ | (పేస్ బౌలర్) |
| 6. | దీప్తి శర్మ | (ఆల్‌రౌండర్) | 14. | శ్రేయాంక పాటిల్ | (పేస్ బౌలర్) |
| 7. | రిచా ఘోష్ | (వికెట్‌కీపర్) | 15. | రాధా యాదవ్ | (స్పిన్ బౌలర్) |
| 8. | శ్రీచరణి | (స్పిన్ బౌలర్) | | | |

### భారత్, పాక్ మ్యాచ్ ఎప్పుడంటే?

ఈ టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్-ఎలో ఉన్న భారత్ లీగ్ దశలో ఈ క్రింది విధంగా ఆడుతుంది.

| | | |
|---|---|---|
| జూన్ 14 | పాకిస్థాన్ | ఎడ్జ్‌బాస్టన్ |
| జూన్ 17 | నెదర్లాండ్స్ | హాంప్‌షైర్ |
| జూన్ 21 | సౌతాఫ్రికా | నాటింగ్ హామ్ |
| జూన్ 25 | బంగ్లాదేశ్ | లీడ్స్ |
| జూన్ 28 | ఆస్ట్రేలియా | లార్డ్స్, లండన్ |

**గ్రూప్-బి జట్లు**

న్యూజిలాండ్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, శ్రీలంక, స్కాట్లాండ్, ఐర్లాండ్

### ప్రైజ్‌మనీ ఎంతంటే?

ఈసారి కప్‌నకు **రూ.82 కోట్లు** ప్రైజ్‌మనీని ఐసీసీ కేటాయించింది.

- విజేతకు: **రూ.21.8 కోట్లు**
- రన్నరప్‌కు: **రూ.10 కోట్లు**
- సెమీస్‌లో ఓడిన జట్లు: **రూ.6.29 కోట్లు** చొప్పున
- ఒక్కో గ్రూప్ మ్యాచ్ విజయానికి: **రూ.29 లక్షలు**
- ఈ టోర్నీలో ఆడే 12 జట్లు కనీసం రూ.2.06 కోట్లు ఖాతాలో వేసుకుంటాయి.

**12 జట్లు** పాల్గొంటున్నాయి | **33 మ్యాచ్‌లు** లీగ్ + నాకౌట్ | **5 వేదికలు** ఎడ్జ్‌బాస్టన్, హాంప్‌షైర్, నాటింగ్ హామ్, లీడ్స్, లార్డ్స్ లండన్ | **ఫైనల్** జూలై 5, 2026 లార్డ్స్ మైదానం | ప్రపంచ కప్ కోసం.. టీమిండియా సిద్ధం!